క్లుప్తంగా

ఉచిత గుండె వైద్యశిబిరం



సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో సిరిసిల్ల వంశీ హాస్పిటల్స్‌లో జరిగిన శిబిరంలో 150 మందికి వివిధ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, వంశీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ వంశీధర్ గౌడ్, ఆస్పత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, శ్రీకాంత్, లక్ష్మీరాజం, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

సిరిసిల్లటౌన్: జిల్లాకేంద్రంలో పెరుగుతున్న రద్దీ రీత్యా వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని సిరిసిల్ల ట్రాఫిక్ ఎస్సై అల్లం రమేశ్ తెలిపారు. గురువారం ట్రాఫిక్ సిబ్బందితో పాటుగా నోపార్కింగ్ జోన్లలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఇష్టానుసారంగా రోడ్డువెంట నిలిపిన వాహనాలకు వీల్‌లాక్ చేశారు. అనంతరం సదరు వాహనాలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. హోంగార్డు పాలమాకుల కరుణాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఈవో తనిఖీ

వేములవాడరరూరల్: పట్టణంలోని మహాత్మా గాంధీ జ్యోతి బాపూలే బాలికల ఉన్నత పాఠశాలను ఎంఈవో బన్నాజీ తనిఖీ చేశారు. గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల్లో అధికారులు తనిఖీలు చేపట్టారు. కిచెన్ షెడ్, వంటసామగ్రిని తనిఖీ చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామల, సిబ్బందికి సూచనలు చేశా రు. పట్టణ సీఆర్పీలు శ్రీనివాస్, నగేశ్ ఉన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



స్టడీ మెటీరియల్ అందిస్తున్న బీఎన్ రావు

బోయినపల్లి: యువకులు, నిరుద్యోగులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని బీఎన్ రావు ఫౌండేషన్ అధ్యక్షుడు బీఎస్.రావు పేర్కొన్నారు. మండలకేంద్రంలోని లైబ్రరీకి ఫౌండేషన్ తరపున గురువారం పోటీ పరీక్షలకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను అందజేశారుర. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయినపల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని దశలవారీగా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామన్నారు. లైబ్రేరియన్ కమటం మల్లయ్య, సభ్యులు గంగ, గ్రామానికి చెందిన గుంటి శంకర్, మాడిచెట్టి శ్రీనివాస్, కన్నం రాజు, పెగ్గెర్ల మహేందర్, లింగంపల్లి బాబు, కృష్ణవంశీ, ధరణి, కృష్ణవేణి, తదితరులు ఉన్నారు.

హిందూ ఆలయాలపై దాడులు చేస్తే సహించం



ముస్తాబాద్‌లో ధర్నా చేస్తున్న నాయకులు

ముస్తాబాద్: హిందూ ఆలయాలపై దాడులు చేస్తే సహించేది లేదని విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు గూడెపు దేవేందర్ అన్నారు. హిందూ ఆలయాలపై దాడులు నిరసిస్తూ ముస్తాబాద్ వివేకానంద చౌరస్తాలో గురువారం వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. దేవేందర్ మాట్లాడుతూ సికింద్రాబాద్‌లో ముత్యాలమ్మ, శంషాబాద్‌లో హనుమాన్ ఆలయాల్లో దాడులు మరువకముందే కరీంనగర్‌లో హనుమాన్ ఆలయంలో దాడులు చేశారన్నారు. ప్రభుత్వం ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాదవేని శ్రీనివాస్, కాల్వ బాలాజీ, భజరంగ్ దళ్ మండల అధ్యక్షుడు కిట్టు, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికల్లో ఓటుహక్కు కల్పించాలి


తంగళ్లపల్లి: తాము కేసీఆర్‌నగర్‌లో ఉంటే తమ ఓట్లు సిరిసిల్లలో ఉన్నాయని, ఓటుహక్కును తాము వినియోగించుకోలేక పోతున్నామని కేసీఆర్‌నగర్ వాసులు వాపోయారు. సీపీఎం ఆధ్వర్యంలో గురువారం డబుల్ బెడ్ రూం సముదాయం (కేసీఆర్ నగర్) గేటు ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రమేశ్ చంద్ర మాట్లాడుతూ కేసీఆర్‌నగర్ కాలనీలో 1200 కుటుంబాలు నివాసముంటున్నాయని, పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో తమకు ఓటుహక్కు కల్పించారని, రానున్న స్థానిక ఎన్నికల్లో ఓటుహక్కు కల్పించడం లేదన్నారు. ఇంటిపన్ను, నల్లా బిల్లులు వసూలు చేస్తున్నారని, గ్రామపంచాయతీలో ఓట్లు వేయడానికి అవకాశం దూరం చేస్తున్నారన్నారు. కేసీఆర్ నగర్‌లో 4వేలకు పైగా ఓటర్లు ఉన్నారని ప్రభుత్వం, కలెక్టర్ చొరవచూపి తమ గ్రామాన్ని గ్రామ పంచాయతీలో విలీనం చేయాలని కోరారు. కాలనీవాసులు గోవిందు లక్ష్మణ్, పులి నాగరాజు, హేమంత్, ఎండీ.బాబా, ముజ్జు, సతీశ్, నాగనాథ్, సోహేల్ తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ



సిరిసిల్లటౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో 51 మంది విద్యార్థుల ప్రాణాలు పోయాయని ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్‌కుమార్ ఆరోపించారు. విద్యార్థులవి ప్రభుత్వ హత్యలేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు నివాళి అర్పిస్తూ సిరిసిల్లలో గురువారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ తీశారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ లోపెల్లి రాజురావు, విభాగ్ లా ఫోరం కన్వీనర్ సామనపల్లి ప్రశాంత్, రామకృష్ణ, అభిలాశ్, కార్తీక్, ఈశ్వర్, ముకేశ్, భార్గవ్, మనోజ్, అభిరామ్, శేషి మోహన్ పాల్గొన్నారు.

విద్యార్థుల నిరసన



తంగళ్లపల్లి: తమకు కేటాయించిన హాస్టల్‌ను బాలికలకు కేటాయించొద్దని జిల్లెల్లలోని బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు గురువారం గేటు ముందు బైఠాయించి ధర్నా చేశారు. హాస్టల్స్‌లో పరిమితికి మించి విద్యార్థులను చేర్చుకుంటున్నారన్నారు. ని దీంతో తమకు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై అసోసియేట్ డీన్ శ్రీదేవిని సాక్షి వివరణ కోరగా విశ్వవిద్యాలయం ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు కళాశాలలో బాలికలకు హాస్టల్‌ను కేటాయించి బాలురకు మరో హాస్టల్‌ను కేటాయించామన్నారు.

పార్టీలు మారినోళ్లు నీతులు వల్లిస్తున్నారు

- స్థానిక పోరులో తేల్చుకుందాం
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య



మాట్లాడుతున్న తోట ఆగయ్య

సిరిసిల్లటౌన్: కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర పదవి అనుభవిస్తున్న కటుకం మృత్యుంజయం మారని పార్టీ ఏదైనా ఉందా.. అలాంటి వ్యక్తి నీతులు వల్లించడం విడ్డూరమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య విమర్శించారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో గురువారం ప్రెస్‌మీట్లో మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఏడాదిగా నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ పార్టీ నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులను విమర్శించడానికే ఉత్సాహం చూపుతున్నారన్నారు. చేయని అభివృద్ధిని చేశామంటూ నిస్సిగ్గుగా చెప్పుకోవడం ఏంటని ప్రశ్నించారు. కేటీఆర్ భాష బాగాలేదని విమర్శిస్తున్న కాంగ్రెసోళ్లు ముందుగా సీఎం రేవంత్‌రెడ్డి భాషను మార్చుకునేలా చూడాలని సూచించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కేటీఆర్‌పై అసత్యారోపణలు చేయడం మానుకుని వేములవాడ అభివృద్ధిపై దృష్టి సారించుకోవాలని ఎద్దేవా చేశారు. దురహంకారంతో విర్రవీగుతున్న కాంగ్రెస్ పార్టీ నేతలు రానున్న స్థానిక ఎన్నికల సమరంలో తేల్చుకుందామని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, కుంబాల మల్లారెడ్డి, న్యాలకొండ రాఘవరెడ్డి, అడ్డగట్ల మురళి, గుండ్లపెల్లి పూర్ణచందర్, మాట్ల మధు తదితరులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పర్కాల రవీందర్



వీర్నపల్లి : నిరసన తెలుపుతున్న నాయకులు

సిరిసిల్లటౌన్: కేజీబీవీ ఉపాధ్యాయ, ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పర్కాల రవీందర్‌గౌడ్ కోరారు. టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా గురువారం సిరిసిల్ల పట్టణ కేజీబీవీ, అర్బన్ రెసిడెన్షియల్ స్కూళ్లలో గురువారం భోజన విరామ సమయంలో సీఆర్టీలు, పీజీ సీఆర్టీలు, టీఎస్‌యూటీఎఫ్ నాయకులు నిరసన తెలిపారు. వంగ మల్లేశం, వద్యారం మధుసూదన్, ఇప్పపూల దేవేందర్, చందన్, నరేశ్, సలీం, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి తిరుపతి జాదవ్ గురువారం డిమాండ్ చేశారు. టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికా (కేజీబీవీ)విద్యాలయంలో భోజన విరామ సమయంలో సీఆర్టీలు, పీజీ సీఆర్టీలు, యూటీఎఫ్ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి జాదవ్ మాట్లాడుతూ... కేజీబీవీ, (యూఆర్ఎస్) ఉపాధ్యాయ, ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలన్నారు. మండల అధ్యక్షుడు సీహెచ్ రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి శేఖర్, కేజీబీవీ వీర్నపల్లి స్పెషల్ ఆఫీసర్ పద్మ, సీఆర్టీలు, పీజీ సీఆర్టీలు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోనరావుపేట: కేజీబీవీ, యూఆర్ఎస్, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్‌కు మినిమం టైంస్కేల్ (ఎంటీఎస్) మంజూరు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని కేజీబీవీలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కేజీబీవీ సిబ్బందికి హెల్త్‌కార్డులు మంజూరు చేయాలన్నారు. కేజీబీవీ మహిళా ఉపాధ్యాయురాళ్లకు చైల్డ్ కేర్ లీవ్‌లు మంజూరు చేయాలన్నారు. ఉపాధ్యాయుల డిమాండ్లను పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇక్కడ టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు మ్యాక వెంకటేశం, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఇందిరా, సిబ్బంది పాల్గొన్నారు.

పూలే ఆశయ సాధనకు కృషిచేయాలి



ఎల్లారెడ్డిపేట: దుమాలలో పూలే చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

చందుర్తి: మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టే ప్రభాకర్ అన్నారు. జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా మండలకేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలిక విద్యాభివృద్ధికి బాటలు వేసిన మహోన్నతమైన వ్యక్తి పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు పులి సత్తయ్య, లింగంపల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని దుమాలలో పంచాయతీ కార్యదర్శి మహేందర్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతిని నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలు వేసి నివాళి అర్పించారు. ఇక్కడ, నాయకులు కదిరే శ్రీనివాస్ గౌడ్, రేండ్ల హన్మంతు, గుల్లపల్లి నర్సింహారెడ్డి, ఖానాపురం లక్ష్మణ్, అందే చంద్రయ్య, అందే సతీశ్, గుంటి ఆగం, మాధవరెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● **నూతన కమిటీ**

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలోని బీవైనగర్‌లో అమృత్‌లాల్ శుక్లా కార్మిక భవనంలో ప్రజానాట్య మండలి నిర్మాణ కమిటీని సీపీఎం కార్యదర్శి మూశం రమేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటైంది. మండలి భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించారు. కమిటీ కన్వీనర్‌గా మిట్టపల్లి రాజమల్లు, కో కన్వీనర్‌గా తన్నీరు లక్ష్మిరాజం, కమిటి సభ్యులుగా బోడ బలలింగం, బైతి లిఖిత, రామస్వామి, శ్రీనివాస్, శ్రీరాం సదానందం, రమేశ్‌చంద్ర శ్రీరాముల ఎన్నికయ్యారు.

● **వాహనాల తనిఖీ**

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ముందు వాహన తనిఖీ నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని 11మంది ద్విచక్రవాహనదారులకు పోలీసులు జరిమానాలు విధించారు. తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

● **స్టడీ మెటీరియల్స్ అందజేత**

సిరిసిల్లటౌన్: పట్టణంలోని గర్ల్స్‌హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్స్‌ను జిల్లా గోపా అధ్యక్షుడు కంచర్ల అమరేందర్ గౌడ్ అందించారు. 183 మంది విద్యార్థులకు మెటీరియల్ అందించగా గోపా జిల్లా వైస్ ప్రెసిడెంట్ దేవయ్య గౌడ్ గోపా పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్‌గౌడ్, ఈసీ మెంబర్ బుత్తయ్య గౌడ్, హెచ్‌ఎం శారద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● **మైనర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

సిరిసిల్లకల్చరల్: జిల్లాలో పోకిరీల విషయంలో పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. కాలేజీలు వదిలే సాయంత్ర సమయాల్లో మఫ్టీలో ఉన్న పోలీసులు పోకిరీల పని పడుతున్నారు. ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ చేస్తున్న వారిని అదునుచూసి అదుపులోకి తీసుకుంటున్నారు. గురువారం సాయంత్రం పాత బస్టాండ్‌లో ముగ్గురు మైనర్లు బైక్ పై రైడింగ్ చేస్తూ పట్టుబడ్డారు. ట్రిపుల్ రైడింగ్ చూసి బండి ఆపాలని కోరినా పారిపోయేందుకు ప్రయత్నించిన ముగ్గురు మైనర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల పనితీరును స్థానికులు ప్రశంసించారు.

● **ఎస్సీ వర్గీకరణను అమలుచేయాలి**

చందుర్తి: రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలుచేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల భిక్షపతి డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీని జిల్లా కన్వీనర్ భిక్షపతి ఆధ్వర్యంలో గురువారం నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను రాష్ట్రంలో అమలుచేస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి వర్గీకరణకు జాప్యమెందుకు చేస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ అమలు చేయకపోతే ఎమ్మార్పీఎస్ ఉద్యమం చేపడుతామన్నారు. రాష్ట్ర నాయకులు ఆవునూర్ ప్రభాకర్, గుండా థామస్, జిల్లా అధ్యక్షుడు ఖానాపూర్ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ దుమ్ము అంజయ్య, గుడిసె రమేశ్, కుమ్మరి లక్ష్మణ్, శంకరయ్య, కుంటాల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడకు చేరిన మహా పాదయాత్ర



వేములవాడ: తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం ఆధ్వర్యంలో చేపట్టిన మహా పాదయాత్ర కరీంనగర్ అమరవీరుల స్తూపం నుంచి ప్రారంభమై గురువారం సాయంత్రం వేములవాడకు చేరుకున్నారు. వారిని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేశ్, డైరెక్టర్లు వస్తాది కృష్ణ, సాబీర్ స్వాగతం పలికారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం రాజన్నకు కోడె మొక్కు చెల్లించుకున్నారు. రాష్ట్ర సాధనకు కృషి చేసిన ఉద్యమ కారులను ప్రభుత్వం గుర్తించి వెంటనే ఆదుకోవాలని ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీరు శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి, కన్వీనర్ యెల్ల పోచెట్టి, సలహాదారులు పోరు గంటి ఆనంద్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కనుకం కుమారస్వామి, ఉత్తర తెలంగాణ కో–ఆర్డినేటర్ బొడ్డు రాములు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం కళాకారులను విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా కళాకారులను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అండ

చందుర్తి : నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. చందుర్తి మండలం ఎన్గల్‌కు చెందిన పసుల రవి విద్యుత్ షాక్ తగలి ఏడాదిన్నర క్రితం మృతిచెందాడు. మృతుని తల్లి వెంకవ్వకు సెస్ సంస్థ నుంచి మంజూరైన రూ.5లక్షల చెక్కును ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం అందజేశారు. సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్‌రావు, మాజీ జెడ్పీటీసీ నాగం కుమార్, మాజీ సర్పంచ్ ఎనుగంటి శంకర్, నాయకులు ల్యాండే తిరుపతి, పసుల ప్రణయ్ పాల్గొన్నారు.

మున్సిపల్ ట్రాక్టర్లు ప్రారంభం

సిరిసిల్లటౌన్: పురపాలక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా కొనుగోలు చేసిన 5 ట్రాక్టర్లను చైర్‌పర్సన్ జిందం కళ గురువారం ప్రారంభించారు. కళ మాట్లాడుతూ సిరిసిల్లలో మరింత మెరుగైన పారిశుధ్య సేవలు అందించేలా అన్ని ప్రాంతాలకు చెత్త సేకరణ వాహనాలను సకాలంలో పంపించాలనే ఉద్దేశంతో రూ.50లక్షలతో 5 ట్రాక్టర్లు కొనుగోలు చేసినట్లు తెలిపారు. కౌన్సిలర్లు భూక్య రెడ్డి నాయక్, లింగంపల్లి సత్యనారాయణ, వేముల రవి, ఆకుల కృష్ణ, పోచవేని ఎల్లయ్య, అర్బన్ బ్యాంక్ వైస్‌చైర్మన్ అడ్డగట్ల మురళి, మాజీ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్‌గౌడ్, మున్సిపల్ డీఈ వాణి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడొద్దు

తంగళ్లపల్లి: ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతోందని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మహబూబ్ నగర్ జిల్లా మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కాగా 30 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని, ఇటీవల ఇలాంటి ఘటనలు జరిగాయన్నారు. ఇప్పటికైనా విద్యార్థులకు నా ణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థి నాయకులు మట్టె శ్రీనివాస్, నవీన్, కోడం వెంకటేశ్, ముద్దం అనిల్ గౌడ్, కోడి రోహిత్‌సాయి, సామల సంపత్, నిఖిల్, వినయ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పట్టుబడిన వాహనాలకు నేడు వేలం

వేములవాడరూరల్: వేములవాడ ఎక్సైజ్ పరిధిలో వివిధ నేరాల కింద పట్టుబడిన పలు వాహనాలకు శుక్రవారం ఉదయం 10 గంటలకు కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. ఈవేలంలో పాల్గొని నిబంధనల ప్రకారం వాహనాలను కొనుగోలు చేసుకోవాలన్నారు.

నేడు బాధ్యతలు స్వీకరణ

వేములవాడరూరల్: వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం శుక్రవారం బాధ్యతలు చేపట్టనున్నారు. చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేశ్‌తో పాటు 16 మంది సభ్యులను నియమించిన విషయం తెలిసిందే. వీరు నేడు బాధ్యతలు చేపట్టనున్నారు.



చందుర్తి: మండలంలోని కిష్టంపేట గ్రామ చావడి వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె లేక ప్రమాదకరంగా మారింది. ఇక్కడి నుంచి ట్రాన్స్‌ఫార్మర్‌ను తరలించాలని గ్రామస్తులు సెస్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఏర్పాటు చేసేందుకు అనువైన స్థలం లేక తరలించలేదు. ఇప్పటికైనా సెస్ అధికారులు కనీసం ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
మహేశ్, సెస్ ఏఈ, చందుర్తి సెల్ నెం: 9440814077

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

మహిళా సాధికారతకు అహల్యబాయి కృషి



సిరిసిల్లలో అహల్యబాయి హోల్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అప్పాల ప్రసాద్

సిరిసిల్ల: 18వ శతాబ్దంలోనే మహిళా సాధికారత కోసం కృషి చేసిన ధీర వనిత లోక మాత అహల్యబాయి హోల్కర్ అని అఖిల భారత సమరసతా కళా విభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్ పేర్కొన్నారు. విద్యానగర్ తక్షశిల స్కూల్‌లో గురువారం అహల్యబాయి 300వ జన్మదినం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. చేనేత కార్మికులకు శిక్షణ ఇప్పించి, బ్రిటిష్ పాలకుల ఆధిపత్యాన్ని ఎదిరించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆమె జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. డాక్టర్ జి.సురేంద్రబాబు, కౌన్సిలర్ గూడూరి భాస్కర్, కోడం రవి, సుంకోజి రమేశ్‌చారి, దావు సంతోష్, పవన్, కరుణాకర్ పాల్గొన్నారు.

దీక్షా దివస్‌ను విజయవంతం చేయండి



ఇల్లంతకుంట : మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు



ఎల్లారెడ్డిపేట : మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

ఇల్లంతకుంట : నియోజకవర్గంలోని అలుగునూరు చౌరస్తాలో శుక్రవారం ఉదయం జరిగే దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ ర్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. దీక్షా దివస్‌కు మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ హాజరవుతారన్నారు. మండలంలోని కార్యకర్తలు కార్యక్రమానికి హాజరుకావాలన్నారు. మాజీ ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య యాదవ్, మాజీ సర్పంచులు కట్ట వెంకటరెడ్డి, ఉడతల వెంకటేశం, కేవీఎస్‌రెడ్డి, నాయకులు మీసరగండ్ల అనిల్ కుమార్, ఎంద్రచందన్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: పులి నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కిందని సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట మాజీ జెడ్పీటీసీ ఆఫీస్‌లో గురువారం విలేకరులతో మాట్లాడారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని కేసీఆర్ ఎదురించారన్నారు. నవంబర్ 29న చేపట్టిన దీక్ష యావత్ భారతదేశాన్ని కదిలించిందని పేర్కొన్నారు. సిరిసిల్ల జిల్లాలో శుక్రవారం జరిగే దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని కోరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, నాయకులు గుల్లపల్లి నరసింహారెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ నేవూరి వెంకట నరసింహారెడ్డి, మండల మహిళా నాయకురాలు అఫ్సర్ ఉన్నీసా, పట్టణ అధ్యక్షుడు ఎద్ల సందీప్, సోషల్ మీడియా కన్వీనర్ గంద్రమేని సుధాకర్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ బంధారపు బాల్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు ఎద్ల లక్ష్మణ్, మండల కో–ఆప్షన్ సభ్యులు జబ్బర్, జుబేర్, దేవరాజు, నాగరాజు, సీత్యానాయక్, నర్సాగౌడ్ పాల్గొన్నారు.

కార్తీక వన భోజనాలు



వేములవాడ రూరల్ : కార్తీక వన భోజనాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



కార్తీక వన భోజనాల్లో తంగళ్లపల్లి రామాలయ కమిటీ ..

వేములవాడరూరల్: వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం సన్నిధానంలో ఘనంగా కార్తీకమాస వనభోజనాలు జరిగాయి. కార్యక్రమానికి వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బుస్స దశరథం, పట్టణ అధ్యక్షుడు సిద్ధంశెట్టి వేణు, గౌరవా అధ్యక్షుడు కటకం జనార్దన్, కొత్త అనిల్, ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు కొల్లూరి శ్రీనివాస్, దెబ్బేటి ప్రవీణ్, బూర్ల సందీప్, ఆర్య వైశ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్లటౌన్: సిరిసిల్ల ఆర్టీసీ డిపోలో కార్తీకమాసం వనభోజనాలు నిర్వహించారు. ఉద్యోగులు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి పాల్గొన్నారు. డిపో మేనేజర్ ప్రకాశ్‌రావు, ట్రాఫిక్ ఇన్‌చార్జి రాజేశం, ఆఫీస్ సూపరింటెండెంట్ నక్క శ్రీనివాస్, అకౌంట్స్ ఆఫీసర్ వేణుగోపాల్, మెకానికల్ ఫోర్‌మెన్ హర్ష జన్‌సింగ్, హెడ్ గార్డ్ రాజేందర్‌రెడ్డి, వెల్ఫేర్ కమిటీ మెంబర్స్ వసంతరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: కార్తీక మాసాన్ని పురస్కరించుకొని తంగళ్లపల్లి రామాలయ మిత్ర కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా కార్తీక వనభోజనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ఆవరణలో భక్తి శ్రద్ధలతో వనభోజనాలు చేసినట్లు గజభీంకార్ రాజన్న తెలిపారు. కార్యక్రమంలో రామాలయ మిత్ర కమిటీ, భజన మండలి సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

'రైతు పండుగ'కు తరలిరావాలి

బోయినపల్లి: ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాలో ఈనెల 30న నిర్వహించే రైతు పండుగ బహిరంగ సభకు మండలంలోని గ్రామాల నుంచి రైతులు భారీగా తరలిరావాలని బోయినపల్లి ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేశ్‌యాదవ్ పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతిపక్షాలు విమర్శలు మాని అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు. ఆయనవెంట వైస్ చైర్మన్ నిమ్మ వినోద్‌రెడ్డి, డైరెక్టర్లు మెరుపుల మహేశ్, ఎండీ.బాబు, గంగిపెల్లి లచ్చయ్య ఉన్నారు.